క్లుప్తంగా

మత్స్యకారుల సంక్షేమానికి కృషి


మాట్లాడుతున్న మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు రహీమ్

వైరా: వైరా రిజర్వాయర్‌పై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేస్తానని మత్స్య సహకార సంక్షేమ సంఘం అధ్యక్షుడు షేక్ రహీమ్ అన్నారు. గురువారం వైరాలోని మత్స్య సహకార సంఘ కార్యాలయంలో మత్స్యకారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైరా రిజర్వాయర్‌లో మే 18 నుంచి చేపల వేట ప్రారంభించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం సభ్యులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' ప్రారంభం

ముదిగొండ/ఏన్కూరు: ముదిగొడ మండలంలోని మల్లన్నపాలెంలో కంటివెలుగు కేంద్రాన్ని సర్పంచ్ చిలకల విజేత, ఏన్కూరులోని హిమామ్‌నగర్‌లో ఎంపీడీఓ బయ్యారపు అశోక్‌లు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సామినేని హరిప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు కోయ రమేష్, నంజ్యాల నరసింహారావు, వైద్యులు డాక్టర్ అరుణాదేవి, డాక్టర్ దిలీప్, సర్పంచ్ భూక్యా శివ, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

మధిర: ఆత్కూరు గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబానికి గురువారం మధిర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ ప్రభుదయాళ్ సాయం అందించారు. ఇటీవల ఆత్కూరు ప్రాథమికోన్నత పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థుల ప్రగతి రికార్డులను పరిశీలించారు. 5వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించగా రేణుక ప్రతిభను ఆయన గమనించారు. ఆమెను నవోదయ ప్రవేశ పరీక్షకు సిద్ధం చేయాలని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని కోరగా ఆ బాలిక పరిస్థితిని వివరించారు. దీంతో స్పందించిన ప్రభుదయాళ్ ఆ నిరుపేద కుటుంబానికి నిత్యావసర వస్తువులు, దుస్తులు, డిక్షనరీ, రాత పుస్తకాలను అందించారు. పిల్లలను మంచిగా చదివించాలని భవిష్యత్‌లో కూడా తనకు చేతనైన సాయం అందిస్తానని తెలిపారు.

మొక్కజొన్న పంట పరిశీలన

చింతకాని: మండలంంంలోని ప్రొద్దుటూరు గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటను మండల ప్రత్యేకాధికారి సతీష్ గురువారం పరిశీలించారు. పంట నష్టం గురించి వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. మొక్కజొన్న పంట దెబ్బతిన్న ప్రతి రైతుకు ఎకరానికి రూ.10 వేల ఆర్థిక సాయం ప్రభుత్వం అందజేస్తుందన్నారు. సర్వే అధికారులకు రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ తుడుం రాజేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రణీత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ హయాంలోనే గ్రామీణ వైద్యులకు గుర్తింపు

సత్తుపల్లిటౌన్: రాష్ట్రంలోని గ్రామీణ వైద్యులకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే గుర్తింపు లభించిందని గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కే సలీం అన్నారు. సత్తుపల్లి కళాభారతిలో గురువారం జరిగిన గ్రామీణ వైద్యుల డివిజన్ మహాసభలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో డాక్టర్ రాగమయి, జిల్లా అధ్యక్షుడు రామారావు, గౌరవ అధ్యక్షుడు రామలింగం, జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్, రహీం, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా కోశాధికారి ప్రసాద్, లాలేశ్వరరావు నర్సింహారావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆర్టీసీని ఆదరించండి

కల్లూరు రూరల్: ఆర్టీసీ బస్సులోనే సురక్షితంగా ప్రయాణించవచ్చని సత్తుపల్లి డీఎం రాజ్యలక్ష్మి అన్నారు. గురువారం కల్లూరు మండలంలోని హనుమాతండా పంచాయతీలో సర్పంచ్ మోహన్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆర్టీసీ సంస్థ ప్రజలకు అనేక రాయితీలు అందిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆర్టీసీని ఆదరించాలని కోరారు. అనంతరం దివ్యాంగులకు రాయితీ బస్‌పాసులు అందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరీష్, గ్రామపెద్దలు లాల్ సింగ్, శ్రీను, కృష్ణ, లక్ష్మి, భూలి, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో విద్యుత్‌శాఖ ఎస్ఈ పర్యటన

ముదిగొండ: మండలంలోని ఖానాపురం, మేడేపల్లి, గ్రామాల్లో గురువారం విద్యుత్‌శాఖ ఎస్ఈ సురేందర్ పర్యటించారు. ఆయా గ్రామాల్లో విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులతో మాట్లాడి విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సామినేని హరిప్రసాద్, సర్పంచ్‌లు ఉష, రమేష్, ఏడీఏ భీంసింగ్, ఏఈలు శ్రీనివాస్‌రావు, నారాయణలు పాల్గొన్నారు.

యాసంగి పంట పండింది!

- ఆశాజనకంగా వరిసాగు
- ఎకరానికి 40 నుంచి 50 బస్తాల వరకు దిగుబడి
- కల్లూరు మండలంలో 33 వేల ఎకరాల్లో పంట


ధాన్యం ఆరబోస్తున్న రైతులు


వరికోత మిషన్‌తో వరి కోస్తున్న దృశ్యం

కల్లూరు: రైతులు రబీ సీజన్‌లో సాగు చేసిన వరి పైరు అన్ని రకాలుగా చీడ, పీడల వాతావరణాన్ని తట్టుకుని రైతులను ఆనంద పరిచేలా మంచి దిగుబడులు వస్తూ యాసంగి పంట పండింది. కల్లూరు మండలంలో ఈ ఏడాది నాగార్జున సాగర్ ఆయకట్టు కింద, చెరువులు, కుంటకింద మొత్తం 33,000 ఎకరాలలో వరి సాగు చేశారు. రబీలో సాగు చేసిన వరి పంట ప్రారంభం నుంచి చీడ పీడలు అధికంగా ఉండడంతో నాలుగు నుంచి ఐదు సార్లు పురుగు మందులు పిచికారీ చేశారు. దీంతో పంట చేతికొస్తుందా లేదా అనే ఆందోళనతో రైతులు పట్టు విడవకుండా చీడ పీడల నుంచి పంటను రక్షించుకుంటూ సాగు చేసుకుంటూ వచ్చారు. కల్లూరు మండలంలో మూడు దఫాలుగా వరినాట్లు సాగు చేయగా నవంబర్ నెలలో ముందుగా నాట్లు వేసిన వరి పైరు కోతకు రావడంతో మండలంలోని జీడీబీపల్లి, వాచ్యానాయక్ తండా, పాయపూర్, లింగాల, ఎర్రబోయినపల్లి, ముచ్చవరం, రఘునాథగూడెం, చంద్రుపట్ల తదితర గ్రామాలలో వరి కోతలు ప్రారంభమయ్యాయి. రబీలో 1010, పీఆర్ 126 రకం ధాన్యాన్ని సాగు చేశారు. ఈ ఏడాది ఓ మోస్తరుగా పెట్టుబడులు పెరిగినప్పటికీ రైతులు ఆశించిన స్థాయిలో దిగుబడులు రావడంతో రైతులు ఆనందంతో వరి కోతలు ముమ్మరం చేస్తున్నారు. ప్రస్తుతం పచ్చి వడ్లు 77 కేజీల బస్తా రూ.1,200 వరకు విక్రయిస్తున్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే ధాన్యం ధర మరింత పెరిగే అవకాశం ఉంటుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

దిగుబడి బాగుంది..



ఈ సారి యాసంగి పంటకు దిగుడి బాగానే వచ్చింది. నేను 8 ఎకరాలలో వరి సాగు చేశాను. ఎకరానికి 40 నుంచి 50 బస్తాల వరకు దిగుబడులు ఉన్నాయి. ధాన్యం ధర 78 కేజీల బస్తాకు రూ.1,200 వరకు ధర పలుకుతుంది. మొదట్లో చీడ పీడలు ఆశించినా చివరికి వరి పంట బాగానే పండింది. వరి కోత మిషన్లతో కోపించడం వల్ల పశువులకు గడ్డి ఇబ్బంది అవుతుంది.

– బానోత్ మల్లన్న, రైతు, వీఎస్ తండా

చైన్ మిషన్లతో ఖర్చు ఎక్కువ..



ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల పొలంలోకి వరి కోత మిషన్‌లలో చైన్ మిషన్‌లు మాత్రమే పోవడానికి వీలవుతుంది. దీని వల్ల ఎకరంలో వరి కోతకు రూ.4 వేల వరకు అవుతుంది. అదే టైరు మిషన్ ఐతే రూ.2,500 మాత్రమే ఉంటుంది. నేను నా సొంత పొలం 4 ఎకరాలు, కైలు 9 ఎకరాలలో వరిసాగు చేశాను. నేను ఆశించిన మేరకు దిగుబడులు వచ్చాయి.

– తాళ్లూరి భద్రయ్య, రైతు, జీడీబీపల్లి

నిరుపేదలకు అండగా సీఎంఆర్ఎఫ్


వైరా: లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్


చింతకానిలో చెక్కులు అందిస్తున్న జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు

వైరా/చింతకాని: ముఖ్యమంత్రి కేసీఆర్ అందజేస్తున్న సీఎంఆర్ఎఫ్ చెక్కు నిరుపేదలకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు పేర్కొన్నారు. గురువారం మండలంలోని వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, నాగులవంచ గ్రామంలో పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు కొంతమేర వైద్యఖర్చులు అందించి ఆదుకుంటుందన్నారు. మధిర నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం కేసీఆర్ పెద్దఎత్తున సీఎం సహాయ నిధి చెక్కులను మంజూరు చేయటం జరుగుతుందన్నారు. వైరాలో 8 మందికి మంజూరైన రూ.2,22,500కు సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందించారు. చింతకాని మండలంలోని 23 మంది లబ్ధిదారులకు రాష్ట్ర రవాణా శాఖామంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సిఫార్సు మేరకు మంజూరైన రూ. 8.79 లక్షల విలువ చేసే చెక్కులను కమల్‌రాజు అందించారు. అనంతరం గ్రామంలో ఇటీవల మృతిచెందిన అనగాని దుర్గారావు, ఆలస్యం విశ్వనాథం, పరిహారం లక్ష్మీ కుటుంబాలను పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైరా ఏఎంసీ చైర్మన్ బీడీకే రత్నం, జెడ్పీటీసీ కనకదుర్గ, తిరుపతి కిషోర్, ఎంపీపీ పావని, పూర్ణయ్య, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు షేక్ లాల్‌మియా, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రవి, మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ హనుమంతురావు, రైతు బంధు సమితి మండల కన్వీనర్ రత్నాకర్, జిల్లా సభ్యుడు రమేష్, ఏఎంసీ డైరెక్టర్ లచ్చయ్య, గ్రామసర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు పెంట్యాల పుల్లయ్య, బొడ్డు వెంకటరామయ్య, నెల్లూరి రమేష్, గడ్డం శ్రీను, సిలివేరు సైదులు, కొల్లి బాబు, శెట్టి సురేష్, నాయకులు మోహన్‌రావు, విశ్వేశ్వరరావు, డాక్టర్ కోటయ్య, సక్కుబాయి, రత్నంరాజు, నరేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం


స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ముదిగొండ: మండలంలోని అమ్మపేటలో గుట్టపై స్వయంభువుగా వేంచేసి కొలువైన శ్రీవెలగొండ వేంకటేశ్వరస్వామి కల్యాణం అత్యంత వైభవోపేతంగా జరిగింది. గురువారం రాత్రి ఆలయ ప్రధాన అర్చకుడు గుంటూరు శేషాచార్యులు ఆధ్వర్యంలో వేదపండితులు బొర్రా శ్రీనివాసాచార్యుల శిష్య బృందంచే పురోహితులు గుంటూరు వెంకటరమణాచార్యులు, పవనాచార్యులు వేద మంత్రోచ్ఛరణల నడుమ కల్యాణం వైభవంగా నిర్వహించారు. అఖండ అన్నసమారాధన, ప్రభాతసేవ, విశేషస్నపన, నిత్యహోమం, బలిహరణ, నీరాజన మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన దుకాణాల్లో భక్తులు కొనుగోళ్లు చేశారు. కల్యాణంలో సీఎం పీఆర్ఓ జ్వాలా వనం నరసింహారావు, సర్పంచ్ భువనేశ్వరి, ఎంపీటీసీ విజయ పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం..

తల్లాడ: స్థానిక రామలింగేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం రాత్రి వార్షిక కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. మహా చైత్రి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు సతీష్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు వేద మంత్రోచ్ఛరణాల నడుమ వైభవంగా స్వామివారి కల్యాణ తంతు జరిగింది. ఈ సందర్భంగా పలువురు భక్తులు పీటలపై కూర్చుని కల్యాణంలో పాల్గొన్నారు.

ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

సత్తుపల్లి: ప్రతీ పరీక్షను విజయవంతంగా పూర్తి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని బదనం చేయాలని ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న కుట్రలు, దుష్ప్రాచారాలను ప్రజలు తిప్పికొట్టాలని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో గురువారం రాత్రి జరిగిన పట్టణ ఆత్మీయ సమ్మేళన సన్నాహాక సమావేశంలో ఆయన మాట్లాడారు. పదో తరగతి పరీక్షా పత్రాల లీకేజీలో అడ్డంగా బుక్ అయిన బండి సంజయ్‌ను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ నెల 11వ తేదీన సత్తుపల్లి మున్సిపాల్టీ ఆత్మీయ సమ్మేళనం స్థానిక తుమ్మూరి రామారావు వీధిలోని గ్రౌండ్‌లో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ సమ్మేళనానికి జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారధిరెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మకమిటీ చైర్మన్ వనమా వాసు, పట్టణ అధ్యక్షుడు రఫీ, మున్సిపల్ వైస్ చైర్మన్ సుజలరాణి, కృష్ణయ్య, అజయ్‌కుమార్, మోహన్‌రావు, ఉమామహేశ్వరరావు, వెంకట్రావ్, రామారావు, అంకమరాజు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల్లో తనిఖీ


ఏన్కూరు: ఉపాధ్యాయులను తనిఖీ చేస్తున్న పోలీసులు

ఏన్కూరు/చింతకాని/తల్లాడ: పదో తతరగతి పరీక్ష ప్రశ్నాపత్రాలు లీకవుతున్నాయని రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించడంతో పోలీసులు, రెవెన్యూ అధికారులు అప్రమత్తమయ్యారు. చింతకాని, ఏన్కూరు, తల్లాడ మండల కేంద్రాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని పది పరీక్ష కేంద్రాల్లో వేళ్లే ఉపాధ్యాయులను సైతం గురువారం తనిఖీ చేసి పరీక్ష కేంద్రాలోకి అనుమతించారు. బందోబస్తు నిర్వహించిన వారిలో ఏన్కూరు, తల్లాడ తహసీల్దార్లు మంగీలాల్, శ్రీలత, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎస్సై పొదిల వెంకన్న, వైరా ఏసీపీ రెహమాన్, సీఐ.సురేష్, ఎఎస్సై సాంబశివరావు, కానిస్టేబుల్ బాలాజీ పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి

సత్తుపల్లిటౌన్: పదో తరగతి ప్రశ్నాపత్రాల లీకేజీ నిందితులను కఠినంగా శిక్షించాలని పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు పట్టణ సీఐ టి.కరుణాకర్‌కు వినతిపత్రం అందించారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఎస్‌కే బాషా మీయా, శ్రీనివాసరావు, చెన్నారావు, హిమామ్, పుష్పా, వెంకటేశ్వరరావు, బాబురావు, రవి పాల్గొన్నారు.

క్రీడలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయి

ఎర్రుపాలెం: క్రీడలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని ఇనగాలి గ్రామంలో శ్రీఅంకమ్మ తల్లి తిరునాళ్ల సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు గురువారం డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ శీలం కవిత, స్థానిక సర్పంచ్ వెంకటరెడ్డి, డాక్టర్ రాంబాబులు బహుమతులు అందజేశారు. నగదు బహుమతులను మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వితరణ చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్రామిరెడ్డి, రమణారెడ్డి, రత్నాలరెడ్డి, నర్సిరెడ్డి, విద్యాసాగర్, కృష్ణారెడ్డి, సిద్ధారెడ్డి, పెద్ద నాగిరెడ్డి, తదితరులు ఉన్నారు.

కరాటేతో ఆత్మ రక్షణ

మధిర: కరాటే విద్యతో ఆత్మ రక్షణ ఉంటుందని, ఆడపిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని చిలుకూరు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వూట్ల శంకర్ రావు తెలిపారు. చిలుకూరు ఉన్నత పాఠశాలలో గత కొద్ది రోజులుగా విద్యార్థులకు ఆత్మ రక్షణ విద్య కరాటేపై శిక్షణ ఇస్తున్నారు. గురువారం శిక్షణ ముగింపు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో హెచ్‌ఎం, కరాటే శిక్షకుడు కల్యాణ్ మాట్లాడారు. పాఠశాల విద్యలో ఆత్మ రక్షణ విద్యను భాగం చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం కొనసాగిస్తే మంచి ఫలితాలు వస్తాయని సూచించారు. అదేవిధంగా పిల్లలు మానసిక వికాసం పెంపొందడానికి విద్యార్థులకు ఆత్మ విశ్వాస విద్య పుస్తకాన్ని అందరికీ ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వూట్ల రాధాకృష్ణ, పురుషోత్తం, రవికిరణ్, కళావతి, భూలక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

కడవరకు ఎర్రజెండా వదలని లక్ష్మయ్య


లక్ష్మయ్య సంస్మరణ సభలో మాట్లాడుతున్న వీరభద్రం

కొణిజర్ల: కష్టాలు, నష్టాలు వచ్చినా కడవరకు ఎర్రజెండా వదలకుండా పోరాడిన నాయకుడు ప్రతాపనేని లక్ష్మయ్య అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కొనియాడారు. మండలంలోని పెద్దగోపతిలో రైతు సంఘం మండల అధ్యక్షుడు ప్రతాపనేని లక్ష్మయ్య సంస్మరణ సభ గురువారం సీపీఎం నాయకుడు తాళ్లపల్లి కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య చిత్రపటం వద్ద నివాళులర్పించిన తమ్మినేని మాట్లాడుతూ లక్ష్మయ్య మరణం ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావుతో పాటు వివిధ పార్టీల నాయకులు బుగ్గవీటి సరళ, వడ్డె నారాయణరావు, యర్రా బాబు, పోతినేని సుదర్శన్, భూక్యా వీరభద్రం, బానోత్ బాలాజీ, చింతలచెర్వు కోటేశ్వరరావు, దొంగల తిరుపతిరావు, రామనరసయ్య పాల్గొన్నారు.

మట్టూరి వీరయ్యకు నివాళి

వైరారూరల్: మండలంలోని సిరిపురం గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్ మట్టూరి వీరయ్య భౌతికాయానికి గురువారం పలువురు ప్రజాప్రతినిధులు, పలు పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, మండల నాయకులు నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్, మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ రాజశేఖర్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కార్యదర్శివర్గ సభ్యుడు సుదర్శన్, జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని, టీపీసీసీ సభ్యుడు రాందాస్ నాయక్, నియోజకర్గ నాయకులు, వైరా ఏఎంసీ చైర్మన్ బీడీకే రత్నం, ఎంపీపీ పావని, జెడ్పీటీసీ కనకదుర్గ, కట్టా కృష్ణార్జున్‌రావు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు లాల్ మహ్మద్, పొట్ల నాగేశ్వరరావు, మచ్చా వెంకటేశ్వర్లు, రైతుబంధు జిల్లా కమిటీ సభ్యుడు నర్సింహారావు, ఎంపీటీసీ కృష్ణార్జున్‌రావు, సర్పంచ్ సత్యప్రసన్నాంభ తదితరులు వీరయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నాగేశ్వరరావు కుటుంబానికి పరామర్శ

చింతకాని: మండలంలోని నాగులవంచ గ్రామంలో ఇటీవల మృతిచెందిన బండి నాగేశ్వరరావు కుటుంబాన్ని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు వెంకటనర్సయ్య, రవి, రామారావు, రామకృష్ణ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

సత్తుపల్లిరూరల్: విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం సత్తుపల్లి యూనిట్ అధ్యక్షుడు కేశవరెడ్డి అన్నారు. గురువారం జవహర్ నగర్‌లోని సంఘం భవనంలో సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లుల మంజూరు, మూడు డీఏల విడుదల, హెల్త్ కార్డులు తదితర సమస్యల కోసం ఈ నెల 10న ఖమ్మం కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలన్నారు. ఈ ధర్నాకు సత్తుపల్లి యూనిట్ తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు చెంచిరెడ్డి, సుబ్బారావు, సాంబశివరెడ్డి, కృష్ణయ్య, ప్రకాశరావు, మధుసూదన్ రాజు పాల్గొన్నారు.

ప్రజా పోరుయాత్రను జయప్రదం చేయండి


కారేపల్లి: పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

ఏన్కూరు/కారేపల్లి/సత్తుపల్లిరూరల్: బీజేపీ హటావో.. దేశ్‌కి బచావో నినాదంతో.. సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 21వరకు జరిగే ప్రజా పోరు యాత్రకు ప్రజలంతా సహకరించాలని సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్‌కుమార్, సీపీఐ మండల అధ్యక్షుడు బోళ్ల రామస్వామి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ కోరారు. ఏన్కూరులో, కారేపల్లిలో, సత్తుపల్లిలో ప్రజాపోరు యాత్రకు సంబందిచిన పోస్టర్లను వారు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా సమస్య పై నిరంతరం పోరాడేది కమ్యూనిస్టులేనని, బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను, మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమాలల్లో సీపీఐ నాయకులు వీరభద్రం, వెంకన్న, కృష్ణ, నాగేశ్వరావు, రమణ, మండల సహాయ కార్యదర్శి సుధాకర్, చెరుకూరి నర్సయ్య, వెంకటరెడ్డి, భూషయ్య, సయ్యద్‌జాన్, సంగయ్య, కృష్ణ, ధన్‌రాజ్, బాబు, రవి, రామకృష్ణ, మల్లేష్, హన్మంతు, సుధాకర్, ధనమ్మ, వెంకటేశ్వర్లు, వెంకమ్మ, సావిత్రి, మంగు, నాగులు, సీపీఐ మండల, పట్టణ కార్యదర్శులు యోబు, నిమ్మటూరి రామకృష్ణ, చెరుకు కేశవరావు, పాలకుర్తి వీరయ్య, కోలేటి వెంకటేశ్వరరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ శోభాయాత్ర

కారేపల్లి: హనుమాన్ జయంతి ఉత్సవ వేడుకలు గురువారం కారేపల్లిలో ఘనంగా జరిగాయి. కారేపల్లి విశ్వ హిందూ పరిషత్, భజరంగదళ్ ఆధ్వరంలో ద్విచక్రవాహనాలపై హనుమాన్ వీర శోభాయాత్రను నిర్వహించారు. కారేపల్లి రైల్వేస్టేషన్, బస్టాండ్ సెంటర్, బీసీ కాలనీ సెంటర్, భరత్‌నగర్ మీదుగా కారేపల్లి సంత వద్ద ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణంలోని ఆంజనేయస్వామి ఆలయానికి చేరుకున్నారు. రహదారి మార్గ మధ్యలోని ఆలయాల్లో పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, గ్రామస్తులు నరసింహరావు, సురేష్‌బూబ్, రాముధరక్, వెంకటేశ్వర్లు, వైభవ్‌మనియార్, తరుణ్ బూబ్, కొమరయ్య పాల్గొన్నారు.

ప్రారంభమైన శ్రీగురువమ్మ జాతర

కారేపల్లి: మండలంలోని పేరుపల్లి గ్రామంలో కొలువుతీరిన శ్రీగురువమ్మ జాతర గురువారం ఘనంగా ప్రారంభమైంది. తొలిరోజు ఉదయం నిత్య పూజలు, సాయంత్రం పసుపు, కుంకుమ వంటి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామ ప్రజలతో పాటు, చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి ప్రజలు చేరుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. 8వ తేదీన జలబిందెల కార్యక్రమం ఉంటుందని, ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

సాయిబాబాకు ప్రత్యేక పూజలు

సత్తుపల్లిరూరల్: మండలంలోని కొత్తూరులోని శ్రీజ్ఞానసాయి దేవాలయం పంచమ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సాయినాధునికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజనమండలి సభ్యులు సాయి సంకీర్తలను గావించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు కేశవరెడ్డి, నరేందర్‌రెడ్డి, కేశవరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రమణ, రాము పాల్గొన్నారు.

వైభవంగా అంకమ్మ, మహాలక్ష్మమ్మల ఊరేగింపు

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో గురువారం అంకమ్మ జాతర సందర్భంగా అంకమ్మ, మహాలక్ష్మమ్మల ఊరేగింపు కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు కొబ్బరి కాయ కొట్టి ఊరేగింపును ప్రారంభించారు. ఆలయ అర్చకులు సుబ్రమణ్వేశ్వర శర్మ ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి జలబిందెలతో ఊరేగింపు జరిగింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, దేవేందర్, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, నరసింహారావు, చిన్న రాములు తదితరులు పాల్గొన్నారు.

అన్నం పరబ్రహ్మ స్వరూపం

మధిర: అన్నం పరబ్రహ్మ స్వరూపం అని శ్రీ లక్ష్మి మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ అధినేత కోనా దామోదరరావు అన్నారు. గురువారం పట్టణంలోని మెయిన్ రోడ్డులో ఉన్న వినాయకుడి గుడి వద్ద కౌన్సిలర్ కోనా ధనికుమార్, సుచరిత దంపతుల కుమారుడు, ఎన్నారై రోహిత్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతీ బుధవారం మధిర వినాయకుడు గుడి వద్ద అన్నదానం ఉంటుందని ఎవరైన దాతలు అన్నదానం చేయాలంటే 9848455832 నంబర్‌ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో అన్నదాన కమిటీ నిర్వాహకుడు కోనా జగదీష్, మధిర సొసైటీ డైరెక్టర్ వాసవి, రీతిక పాల్గొన్నారు.

లిక్కర్ కేసును పక్కదారి పట్టించేందుకే..


మాట్లాడుతున్న నంబూరి రామలింగేశ్వరరావు

సత్తుపల్లి: గ్రూప్–1 ప్రశ్నాపత్రం లీకేజీ.. ఎమ్మెల్సీ కవిత లిక్కర్ కేసు వ్యవహారాన్ని పక్కదారి పట్టించేందుకే సీఎం కేసీఆర్ భారీ కుట్రకు తెరలేపారని దీనికి బండి సంజయ్‌పై అక్రమ కేసులే నిదర్శనమని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లిలో గురువారం నియోజకవర్గ బీజేపీ కార్యాలయంలో 43వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. బీజేపీ నాయకులపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా.. పార్టీ శ్రేణుల మనోస్థైర్యాన్ని దెబ్బతీయలేరని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఉడతనేని అప్పారావు, బి.వీరంరాజు, సుదర్శన్‌మిశ్రా, శ్రీనివాస్, ఎ.నాగస్వామి, బాలకృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, సత్యనారాయణరెడ్డి, రహ్మతుల్లా పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి


తల్లాడ: బీజేపీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

ముదిగొండ/తల్లాడ/ఏన్కూరు/పెనుబల్లి: బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు కొమ్మినేని సుధాకర్, ఉపతి వెంకటరామారావు, బొర్రా నరసింహారావు అన్నారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం ముదిగొండలో, తల్లాడలో, ఏన్కూరులోని ప్రధాన సెంటర్‌లో పార్టీ జెండాలను వారు ఎగురవేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలల్లో నాయకులు కోటయ్య, మునేశ్వరరావు, సీతారామయ్య, రవి, వెంకయ్య, శ్రీనివాసరావు, బీజేపీ మండల కార్యదర్శి కృష్ణారావు, దళిత మోర్చా అధ్యక్షుడు నరేష్, కృష్ణ, నాగేశ్వరరావు, వెంకట్‌రెడ్డి, నల్లమోతుల రమేష్, కృష్ణ, వెంకన్న, దర్గయ్య, కార్తీక్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు పేర్ల మహేష్, ఉపాధ్యక్షుడు శ్రీనివాసాచారి, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు యూసఫ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.